మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి

గురువారం 4 ఏప్రిల్ 2024 పేజీలు 8

## అధికారుల చర్యలు బేకతార్ చేసిన రియల్ వ్యాపారులు

**- అక్రమ వెంచర్ అని తెలిసి తొలగించిన రాళ్ళను మళ్ళీ పాతిన వైనం**



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని కురుమిద్ద రోడ్డులో గల ఈద్గ వెనుక భాగంలో ఉన్న సర్వేనెంబర్ 736/2ఏ, 736/4లో ఏర్పాటుచేసిన ఆరుఎకరాల వెంచర్ అక్రమ వెంచర్ అని మున్సిపల్ అధికారులు గుర్తించి గత రెండు రోజుల క్రితం ప్లాట్ల రాళ్ళను తొలగించిన విషయం పాఠకులకు తెలిసిందే. అధికారుల అదురు, బెదురు తమకేమీ పట్టవులే అన్న విధంగా అక్రమాలకు రుచి మరిగిన రియల్

మిగతా 2లో

## పాలమూరు పార్లమెంటు స్థానాన్ని..
# ప్రధానికి అంకితం చేద్దాం

- రాజాపూర్, బాలానగర్ మండలాల బూత్ స్థాయి కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో డీకే అరుణ పిలుపు
- దివాలా తీసిన కాంగ్రెస్కు ఓటు అడిగే నైతిక హక్కు లేదంటూ వ్యాఖ్యలు
- ప్రతి బూతు స్థాయిలో మెజారిటీ కోసం కృషి చేయాలని పిలుపు



**బాలానగర్ మేజర్‌న్యూస్ :** ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి గ్రామీణ పట్టుకమ్మలను అభివృద్ధి వైపు నడుపుతున్నారని, ప్రతి బిజెపి కార్యకర్త, భూతిస్థాయి నాయకులు ప్రతిజ్ఞభూని పాలమూరు పార్లమెంటు స్థానాన్ని ప్రధాని నరేంద్ర మోడీకి బహుమానం ఇచ్చేందుకు కృషి చేయాలని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్నగర్ పార్లమెంటు అభ్యర్థిని డీకే అరుణ పిలుపునిచ్చారు. మంగళవారం ఈ మేరకు బాలనగర్ మండల కేంద్రంలోని కోట జనార్ధన్ మినీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన రాజాపూర్ బాలానగర్ బూతు స్థాయి విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి కార్యకర్త వారి ప్రతి బూతులో మెజారిటీ తీసుకురావడానికి కృషి చేయాలని కోరారు. రెండు మూడు రోజుల్లో బూత్ స్థాయి కమిటీ వేసుకోవాలన్నారు. ఓటరు లిస్ట్ లో ఒక్కో పేజీ తుసుకొని బాధ్యత తీసుకోవాలన్నారు. అందిరిని కలుసుకోవాలని, మహబూబ్ నగర్ పార్లమెంట్ స్థానాన్ని మోడీకి బహుమానం ఇవ్వాలన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎం చేసిందో చెప్పాలని, కరోనా వ్యాక్సిన్ వేశారని.. పలు దేశాలకు పంపించడం జరిగిందని గుర్తు చేశారు. ఒక్కొక్కరి ఐదు కిలోల బియ్యం ఇచ్చారని, ఇవ్వన్నీ ప్రజలకు తెలియాలన్నారు. ఎరువుల సబ్సిడీ, అన్నీ రకాలలోన్లు గాని, పేదలకు పౌష్టిక ఆహారం, రైతు వేదికలు తదితర పథకాలు, ఉజ్వల సిలిండర్, ఆయుష్మాన్ భారత్, వికసిత్ సంకల్ప యాత్ర, డ్రోన్‌ల ద్వారా పిచికారీ తదితర పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. రైతులకు, నిరుద్యోగులకు స్కిల్‌డెవలప్మెంట్ సెంటర్ లు, ఇలా ప్రతి ప్రతి ఒక్క వర్గానికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం దీవల తీసిందని, వారికీ ఓటు అడిగే హక్కు లేదన్నారు. బీజేపి పార్టీ గెలిపిస్తే తెలంగాణకు మరింత అభివృద్ధి జరుగుతుందని, మళ్ళీ మోదీయే ప్రధాని.. ఆయనకు ఎవ్వరు లేరు పోటీ

మిగతా 2లో

## ఎటుతేలని ఏపీవో సంతకం
# ఫోర్జరీ వ్యవహారం

- బీఆర్ఎస్ నేత ఫోన్ చేయడంతో చర్యలకు వెనుకడుగు వేస్తున్న అధికారులు ?
- చర్యలు తీసుకోవాలని ఆదేశించిన కలెక్టర్
- ఎంపీడీవో విచారణ బుట్టదాఖలు
- ఉపాధి హామీలో ఏ అవినీతి చేసిన ఎవ్వరు ఏమీ చేయలేరనే సంకేతాలు
- హడావిడి తప్పా యాక్షన్ ఉండదనే చర్చ



**పెద్దమందడి, మేజర్‌న్యూస్:** సమయం మళ్లీ మళ్లీ రాదు.. దొరికిన కాడికి దోచుకో.. దోచుకుంది దాచుకో... అందుకు ఒక వేదిక కావాలి కదా ఇంకేటి అందుకు ఉపాధి హామీ పథకం ఉంది కదా అనే చందంగా తయారైంది వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లిలో ఉపాధి హామీ పథకం పరిస్థితి. ఈజీఎస్‌లో పని చేసే ఒక వ్యక్తి ఏపీవో సురేష్ సంతకాన్ని ఫోర్జరీ చేసి ఉపాధి మస్టర్లను అదనంగా నమోదు చేశాడు మహాప్రభో అంటూ ఎంపీడీవోకు ఫిర్యాదు చేసినా పట్టించుకునే నాథుడే లేకుండాపోయాడు. ఈ రోజు ఏపీవో కావోచ్చు, రేపు ఎంపీడీవో కావచ్చు., ఆ మరుసటి రోజు జిల్లా అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసినా అడిగే నాథుడే ఉండరేమో అనే చర్చ మండలంలో జోరుగా సాగుతుంది. పామిరెడ్డిపల్లి గ్రామంలో ఓ వ్యక్తి తన సంతకాన్ని ఫోర్జరీ చేశాడని ఏపీవో గత 15 రోజుల క్రితం ఎంపీడీవోకు ఫిర్యాదు చేశాడు. ఏపీవో ఫిర్యాదుతో గ్రామంలో విచారణ జరిపిన ఎంపీడీవో ఆ నివేదికను జిల్లా స్థాయి ఉన్నతాధికారులకు పంపారు.

మిగతా 2లో

# శ్రీనివాస్ గౌడ్ నీవు ఇప్పడు మంత్రి కావు

**- ఎంపి మన్నె, యంఎల్ఏ ఆల పైనే అక్కసు - ఏది దిక్కులేక బిసి దుకాణం తెరిచావు**
**- ఇప్పటికైనా మారకుంటే ఆ దేవుడే దిక్కు - మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ ఫైర్**



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ వ్యవహారం చూస్తే ఇప్పుడు కూడా ఆయనే మంత్రి అనుకుంటున్నాడు. ఏదో మాట్లాడితే ప్రెస్‌లో వచ్చి సింపతి వస్తుందని భావిస్తున్నారు. గల్లి లీడర్ కూడా మాట్లాడని తీరులో ఆయన మాట్లాడుతూన్నాడు అని మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ ఫైర్ అయ్యారు. ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఓర్వలేనితనం, అహంకారం, దౌర్జన్యం, అక్కసు ఇవన్నీ కలిసే శ్రీనివాస్ గౌడ్ ఓటమికి కారణం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏదో పోగొట్టుకున్నవాడిలా శ్రీనివాస్‌గౌడ్ దిక్కులేక కొత్తగా బిసి దుకాణం తెరిచాడు అని ఆయన విమర్శించారు. తన పక్కన ఉన్న నాయకుల ఎదుగుదలనే చూడలేని శ్రీనివాస్ గౌడ్ ఇతరులు ఎవ్వరు రాజకీయంగా

మిగతా 2లో

# ఈవీఎంల మొదటి విడత ర్యాండమైజేషన్ పూర్తి

- రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా కొనసాగిన ప్రక్రియ
- పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** పార్లమెంటు సాధారణ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను బుధవారం పూర్తి చేసి నియోజకవర్గాల వారీగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను కేటాయింపులు పూర్తి చేశారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్, ఈవీఎంల నోడల్ అధికారి అదనపు కలెక్టర్ కె సీతారామారావు నేతృత్వంలో ఈవీఎం గోదాం లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. నాగర్‌కర్నూలు జిల్లాలోని నాగర్ కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో గల పోలింగ్ కేంద్రాలకు కేటాయించాల్సి ఉన్న కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వివి ప్యాట్ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ గురించి అదనపు కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరిస్తూ, ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా ఈ ప్రక్రియ మొత్తాన్ని స్క్రీన్ పై పారదర్శకంగా చూపించారు. ర్యాండమైజేషన్ ద్వారా

మిగతా 2లో

# అబద్ధపు హామీల కాంగ్రెస్‌ను ఓడించాలి

**- కాంగ్రెస్ పాలనలో కరువు, విద్యుత్ సమస్యలు - డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్**



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** రాబోయే పార్లమెంటు ఎన్నికలు వంద రోజుల అబద్దాల కాంగ్రెస్ ప్రభుత్వం, పదేళ్లు నిజమైన పాలన అందించిన భారాస ల మధ్య జరిగే ఎన్నికలని, ఈ ఎన్నికల్లో భారాస విజయం ఖాయమని నాగర్ కర్నూలు పార్లమెంట్ భారాస అభ్యర్థి డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అసెంబ్లీ ఎన్నికల్లో అబద్ధపు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ను నమ్మి ఓట్లేసిన ప్రజలు వంద రోజుల్లోనే మోసపోయారన్నారు. గత పదేళ్లు తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు ఇప్పుడు కోరుకుంటున్నారని తెలిపారు. రైతులు కష్టాల్లో ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మిగతా 2లో

# అధికారుల చర్యలు బేకతార్ చేసిన రియల్ వ్యాపారులు

(మొదటి పేజీ తరువాయి)



వ్యాపారులు కూలీల సహాయంతో బుధవారం తొలగించిన ప్లాట్ల రాళ్ళను పట్టపగలే యదేచ్ఛగా మళ్లీ పాతి అధికారుల చర్యలను బేకతార్ చేసే విధంగా ఉన్నాయని చెప్పవచ్చు. గత ప్రభుత్వంలో అక్రమ వెంచర్లకు తెరలేపిన రియల్ వ్యాపారులు తమని ఎవరు ఏం చేస్తారులే అన్న విధంగా ఆడింది ఆట పాడింది పాటగా అందిన కాడికి దండుకున్న విషయం తెలిసిందే, ప్రభుత్వం మారడంతో సీన్ రివర్స్ కావడం వారి చేసిన అక్రమాలు ఒక్కొక్కటి బయట పడుతుండడం గమనార్హం. సదరు వెంచర్‌లో ప్లాట్లరాళ్లు పాతుతున్న సమాచారం తెలుసుకున్న మున్సిపల్ సిబ్బంది సదరు వెంచర్ వద్దకు వచ్చితొలగించిన ప్లాట్లరాళ్ళను మళ్లీ ఎలా పాతుతున్నారు, ఎవరి పర్మిషన్ తీసుకున్నారని ప్రశ్నించగా అక్కడి నుంచి వెళ్లిపోయారు. కల్వకుర్తి లోని అక్రమాలకు పాల్పడే రియల్ వ్యాపారుల ఆగడాలు అంతా ఇంతా కాదు, అధికారులు కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

## ప్రధానికి అంకితం చేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

అని కుండబద్దలు కొట్టారు. ఆర్థిక వ్యవస్థను 11వ స్థానం నుండి 5వ స్థానానికి తెచ్చారని, వికసిత్ భారత్‌తో దేశం వికసిస్తుందన్నారు. 370 ఆర్టికల్‌ను రెద్దు చేసి జమ్మూకాశ్మీర్‌కు షేచ్ఛా కల్పించారన్నారు. యుద్ధాన్ని ఆపి మన దేశ బాధితులను ఇండియా కి తీసుకోని వచ్చారని, శ్రీరాముని అక్షింతలు ఎలాగైతే ఇంటికి చేరవో అదే విధంగా ఓట్లను కూడా రాబట్టాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బాల త్రిపుర సుందరి, శ్రీ వర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, అసెంబ్లీ ఇంచార్జి నర్సింలు, బాలవర్ధన్ గౌడ్, బాలానగర్ మండల అధ్యక్షుడు శ్రీశైలం, రాజాపూర్ మండల అధ్యక్షుడు కావలి రామకృష్ణ, నాయకులు రాపోతుల శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, కోట జనార్ధన్, నర్సింలు, గోపాల్ నాయక్, సామ్యా నాయక్, సాటి శ్రీనివాస్ యాదవ్, కుమార్ నాయక్, గాండ్ల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ గౌడ్ నీవు ఇప్పుడు మంత్రి కావు

(మొదటి పేజీ తరువాయి)

బలపడడం ఇష్టం లేదు అన్నారు. శ్రీనివాస్ గౌడ్ చేష్టలను మహబూబ్‌నగర్ ప్రజలు వాత పెట్టెరన్నారు. బిఆర్‌యస్‌లోనే ఎంపిగా కొనసాగుతున్నా మన్నె శ్రీనివాస్ రెడ్డి కొత్త కారు తీసుకొని వస్తే ఈ కారు ఎంత ఖరీదు? ఎక్కడి నుండి తెచ్చావు అక్కసు వెళ్ళగక్కావు. అదే విధంగా దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి బంజారహిల్స్‌లో నివాసం ఉండే ఇళ్ళు చూసి ప్రముఖులు ఉండే చోట ఇంత అందంగా ఎమ్మెల్యే ఇళ్ళు ఎలా కట్టాడు అని విద్వేషం ప్రదర్శించారు. దీని బట్టి నీకు ఎంత అసూయ ఉందో స్పష్టమవుతుంది. బండమీదిపల్లి యాదయ్య గౌడ్ అనే వ్యక్తి నుండి భూమి లాక్కొని మీ తండ్రి సమాది కట్టలేదా? ఇది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. టిఆర్‌యస్‌లో ఉన్న రాజేశ్వర్ గౌడ్ లైబ్రెరీ చైర్మన్‌గా కొనసాగుతే కోడూరు, చుట్టూ ప్రక్కల ప్రాంతంలో రాజేశ్వర్‌గౌడ్‌కు ఎన్ని ఎకరాల భూమి ఉంది అని ఆరా తీసిన శ్రీనివాస్ గౌడ్ బిసిల సంక్షేమం గురించి మాట్లాడడం దయ్యాలు, వేదాలు వర్ణించినట్లే నని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిలపై మీడియాలో మాట్లాడితే సానుభూతి వస్తుంది అనుకోవడం శ్రీనివాస్‌గౌడ్ అవివేకానికి నిదర్శనం. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ యాదవ్, రమేష్ పాల్గొన్నారు.

## సర్వేనెంబర్-1 భూమి కబ్జా....

## - కాపాడాలని వినతి పత్రం : అఖిలపక్షం నాయకులు



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రం లోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న సర్వే నెంబర్ - 1 గల ప్రభుత్వ స్థలం అందులో మిగిలి ఉన్న 30 గుంటలలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని గత కొన్ని సంవత్సరాలుగా అఖిలపక్షం నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ యొక్క ప్రభుత్వ స్థలాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మార్చి 30వ తేదీ శనివారం సర్వే నిర్వహించారు. సర్వేలో మిగిలి ఉన్న 30 గుంటల ప్రభుత్వ స్థలంలోనే కొందరు అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని సర్వే రిపోర్టులో తేలింది. ఇట్టి విషయంపై బుధవారం అఖిలపక్షం నాయకులు మండల తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన మరికల్ తహసీల్దార్ సునీత మాట్లాడుతూ రెండు మూడు రోజుల్లో అక్రమ నిర్మాణాలు చేసిన వారికి నోటీసులు అందజేసి, అక్రమ నిర్మాణాలను తొలగించి, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అక్కడ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామని అఖిలపక్షం నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మరికల్ అఖిలపక్ష నాయకులు గొల్ల కృష్ణయ్య, గొల్ల రాజేష్, గొల్ల రాజు, బెలగంది వీరన్న, కాటేకొండ ఆంజనేయులు, ట్రైసన్ రఘు,వేణుగోపాల్, హరీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోర్జరీ వ్యవహారం

(మొదటి పేజీ తరువాయి)

రెండు మూడు రోజుల ఆలస్యంగా పేపర్లో వార్తలు రావడంతో హడావిడి చేసిన అధికారులు ఫోర్జరీ వ్యవహారంపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విశేషం. ఉపాధి హామీ పథకంలో ఎలాంటి అవినీతికి పాల్పడిన ఎవరు ఏమీ చేయలేరనే సంకేతాలు ఫోర్జరీ సంతకం వ్యవహారంలో వినిపిస్తున్నాయి. అధికారుల హడావిడి తప్పా చేసేదేమీ ఉండదని చర్చ జరుగుతుంది. జిల్లా కలెక్టర్ ఫోర్జరీ వ్యవహారంపై స్పందించి అందుకు పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారని తెలిసింది. అయినప్పటికీ అధికారులు చర్యలకు మాత్రం వెనుకడుగు వేస్తున్నారు. ఇందుకు బలమైన కారణం ఉన్నట్లుగానే తెలుస్తుంది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఓ బడా నాయకుడు కాంగ్రెస్ పార్టీలో ఇటీవల వచ్చిన ఉన్నత పదవిలో కొనసాగుతున్న వ్యక్తితో అధికారులకు ఫోన్ చేయించినట్లు చర్చ మొదలైంది. సంబంధిత అధికారులకు ఆ వ్యక్తి ఫోన్ చేయడంతో ఫోర్జరీ చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

## ఈవీఎంల మొదటి విడత ర్యాండమైజేషన్ పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

ఖరారైన జాబితాను ప్రతినిధులకు, అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు అందజేశారు. ఈ ర్యాండమైజేషన్ జాబితా ఆధారంగానే జిల్లాలోని నాగర్ కర్నూల్ కల్వకుర్తి అచ్చంపేట కొల్లాపూర్ శాసనసభ నియోజకవర్గాలకు కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వివి ప్యాట్లు కేటాయించడం జరుగుతుందని, ఆయా సెగ్మెంట్లలో స్ట్రాంగ్ రూమ్ లలో కట్టుదిట్టమైన భద్రతా నడుమ వాటిని భద్రపరుస్తామని కలెక్టర్ తెలిపారు. నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో మొత్తం 909 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఎన్నికల సంఘం ఆదేశాల అనుసారం 25 శాతం అదనంగా బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లను రిజర్వ్ లో ఉంచడం కోసం కేటాయిస్తున్నామని, 40 శాతం వి.వి.ప్యాట్ లను రిజర్వ్ లో ఉంచేలా అదనంగా కేటాయిస్తున్నామని అన్నారు. అసెంబ్లీ సెగ్మెంట్‌కు కూడా జిల్లా నుండే ఈవీఎంలు కేటాయించడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాలు గల ర్యాండమైజేషన్ జాబితా ప్రకారంగా కేటాయించడం జరుగుతుందన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలను తు.చ తప్పకుండ పాటిస్తూ, పూర్తి పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ ప్రక్రియను చేపడుతున్నామని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ కే సీతారామారావు ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

## అబద్ధపు హామీల కాంగ్రెస్‌ను ఓడించాలి

(మొదటి పేజీ తరువాయి)

పట్టించుకోవడంలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష పార్టీ నేతలను బెదిరించి కాంగ్రెస్ లో చేర్చుకుంటున్నారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలపై భారాస నేతలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురిచే చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కరెంట్ కోతలు ఉన్నాయన్న ఆయన సాగునీరు అందక పంటలు ఎండిపోయి రైతులు చావు అంచుల్లోకి వెళున్నారని అవేదన చెందారు. గతంలో ఎంపీ, ఎమ్మెల్యేగా పనిచేసిన మల్లు రవి ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధి ఏమిటో చూపించాలని డిమాండ్ చేశారు. భారాస ఎంపీగా గెలిచి పార్టీ మారిన రాములు ఐదేళ్లలో పార్లమెంటులో అడిగిన ప్రశ్నలు కేవలం ఆరు మాత్రమేనన్నారు. ఆయన కుమారుడిని బిజెపి ఎంపీగా గెలిపిస్తే 600 ప్రశ్నలు అడుగగలడానని ఎద్దేవా చేశారు. అనంతరం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతలను భయభ్రాంతులకు గురి చేసి, కాంగ్రెస్ లో చేర్చుకుంటూ భారాసను ఖాళీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనడమంటే తెలంగాణ ఉద్యమ కారులను అవమానించడమేనన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య కేవలం రెండు శాతం ఓట్లేనని తెలిపిన ఆయన కాంగ్రెస్ నాయకులు అధికారం రాగానే ఎగిరెగిరి పడుతున్నారని విమర్శించారు. ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహించి, ప్రతిపక్ష హోదాలో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రకటించినా ఇంతవరకు అమలు కాలేదన్నారు. మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు అధికారం అండతో బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బెదిరింపులకు కార్యకర్తలు ఎవరు భయపడాల్సిన అవసరం లేదన్న ఆయన కార్యకర్తలపై పోలీసులు పెట్టే అక్రమ కేసులపై అవసరమైతే నల్ల కోట్లు తొడుక్కొని కోర్టుల్లో వాదించేందుకు తాను, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సిద్ధంగా ఉన్నామని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ సంక్షేమ గురుకులాల కార్యదర్శిగా గత ప్రభుత్వ హయాంలో ఎంతో మంది పేద పిల్లలను కార్పోరేట్ స్థాయిలో సంక్షేమ గురుకులాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యను అందించేలా కృషి చేశారని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ లను చిత్తుగా ఓడించి నాగర్ కర్నూల్ లో లో భారాస అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సన్నాహక సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల మాజీ చైర్మన్ రజిని సాయి చంద్, పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, నాయకులు అభిలాశ్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి ,మాజీ జడ్పిటిసి భీముడు పలువురు జడ్పీటీసీ, ఎంపీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## సూర్య వార్తకు స్పందన..

## - రోడ్డుపై దుమ్ము లేవకుండా చర్యలు...



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలం వెంకటగిరి రైల్వే గేట్ వద్ద రోడ్డు మరమ్మతులు చేస్తుడటంతో వస్తున్న దుమ్ము కష్టాలకు చెక్ పడింది. వెంకటగిరి రైల్వే గేట్ వద్ద రైల్వే అధికారులు గత కొన్ని రోజులుగా రోడ్డు మరమ్మతులు చేపడుతున్నారు. దీంతో వాహనదారులు పక్క దారి గుండా వెళ్తున్నారు. వెంకటగిరి నుండి పేరూరు వరకు ఈ రోడ్డు అధ్వానంగా మారింది. గోతులు పడటమే కాకుండా దుమ్ము, దూళితో వాహన చోదకులు పడరాని పాట్లు పడుతున్నారు. దీంతో ఈ సమస్యను ఈనెల 2న సూర్య దినపత్రికలో ప్రయాణం... ప్రాణ సంకటం అనే శీర్షిక వార్త కథనం ప్రచురితమైంది. దీనికి రైల్వే అధికారులు స్పందించారు. బుధవారం రోడ్డుపై దుమ్ము, దూళి లేవకుండా నీటిని ట్యాంకర్లతో చల్లి తగు చర్యలు తీసుకున్నారు. దీంతో రోడ్డుపై దుమ్ము, ధూళి లేవడం లేదు. వాహనదారులు ఈ మార్గం గుండా సునాయాసంగా ప్రయాణం చేస్తున్నారు. సమస్యను అధికార దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించినందుకు సూర్య దినపత్రికను వాహన చోదకులతోపాటు ఆయా గ్రామాల ప్రజలు అభినందించారు.

## స్పాట్‌కి హాజరు కాని ఉపాధ్యాయుల పై చర్య తప్పదు : డిఇఓ రవీందర్



**మహాబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** పదోతరగతి పేపర్ మూల్యాంకనం కోసం విధులు కేటాయించబడ్డ ఉపాధ్యాయులు తమకు కేటాయించబడ్డ సబ్జెక్టులో రిపోర్టు చేయకపోతే పరీక్షల నిర్వహణ చట్టం 25 ప్రకారం క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. రవీందర్ ప్రకటనలో తెలియజేశారు. స్పెషల్‌కేటాయించబడ్డ ఉపాధ్యాయుల కొరత చాలాఉంది 150 మంది ఉపాధ్యాయులు రిపోర్టు చేయలేదు. వారు రేపు ఉదయం 9 గంటల లోపు రిపోర్టు చేయకపోతే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా ఏ ఈలుగా విధులు కేటాయించబడ్డ సాంఘిక శాస్త్రం, ఆంగ్లం ,హిందీ, గణితం సబ్జెక్టులకు విధులకు కేచాయించబడిన ఉపాధ్యాయులు రేపు ఉదయం 9 గంటలకు రిపోర్టు చేయకపోతే క్రమశిక్షణ చర్యలు చేపడతామని తెలియజేశారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన కౌకుంట్ల మాజీ సర్పంచ్ స్వప్న కిషన్ రావు



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలంలో మాజీ సర్పంచ్ స్వప్న కిషన్ రావు తన స్వగృహంలో రంజాన్ ఉపవాసం సందర్భంగా కౌకుంట్ల మండల ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన కౌకుంట్ల మండల మాజీ సర్పంచ్ స్వప్న కిషన్ రావు. కౌకుంట్ల జామియా మసీదులో రంజాన్ 30 రోజులకు గాను నమాజ్ చదివిస్తున్న ఇమామ్ షాబ్ కి మరియు మోజ్జన్ కి ఘనంగా సాల్వతో సన్మానించి ,వారికి రంజాన్ పండుగ బట్టలు బహుకరించిన కిషన్ రావు. అదేవిధంగా కిషన్ రావు కి ముస్లిం సోదరులు సాల్వతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు మరియు మాజీ ఉపసర్పంచ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పెట్రోల్ పంపులు డీలర్స్ అధ్యక్షులుగా దాడి చంద్రశేఖర్ రెడ్డి ఎన్నిక

**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** జిల్లా పెట్రోల్ పంపులు డీలర్స్ అధ్యక్షులుగా దాడి చంద్రశేఖర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలో మయూరి బంక్వెట్ హాల్ లో నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షులుగా దాడి చంద్రశేఖర్ రెడ్డి.(వనపర్తి) గౌరవ సలహాదారులు కల్వరాజు (ఆత్మకూరు), గౌరవ అధ్యక్షులు బుచ్చయ్యశెట్టి (కనిమెట్ట) ఉపాధ్యక్షులుగా మహేశ్వర్ రెడ్డి. సురేష్ లను ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్ కుమార్ ను, కార్యదర్శిలుగా జగదీష్, ప్రియ సింహ, కోశాధికారిగా రమణ (వనపర్తి) లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జమీల్, నరేందర్ రెడ్డి, బిసిరెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, సతీష్, రంజిత్, రామకృష్ణ, కృష్ణారెడ్డి, సూర్య కమల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# 6 నుండి పోలింగ్ సిబ్బందికి శిక్షణ

## - మూడు నియోజక వర్గాల్లో 4807 మందికి శిక్షణ
## - మొదటి శిక్షణలో పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు

**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లాలోని మూడు నియోజకవర్గాల పోలింగ్ సిబ్బందికి ఈ నెల 6 నుండి 8 వరకు మొదటి శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నారు. కలెక్టర్ రవి నాయక్ ఆదేశానుసారం ప్రిసైడింగ్ అధికారులు, సహాయక ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులకు మూడు కళాశాలల్లో శిక్షణా శిబిరాలను ఏర్పాటు చేశామని అధికారులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మహబూబ్ నగర్ నియోజక వర్గం వారికి ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో 2087 మందికి, జడ్చర్ల నియోజకవర్గం వారికి బీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో 1376 మందికి, దేవరకద్ర నియోజక వర్గం వారికి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 1344 మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా శిక్షణా నోడల్ అధికారి డా.శ్రీధర్ సుమన్ తెలిపారు. ఆయా పోలింగ్ సిబ్బందికి నిర్ధారిత తేదీల్లో రోజుకు రెండు విడతలుగా శిక్షణ ఇవ్వనున్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ శిక్షణా కార్యక్రమంలో 1233 పీఓలు, 1219 ఏపీఓలు, 2355 మంది ఓపీఓలకు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణకు గాను 6గురు జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు, 26మంది మాస్టర్ ట్రైనర్లు, 26 మంది సాంకేతిక సిబ్బంది శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఎన్నికల శిక్షణకు వచ్చే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించిన ఫారం-12 దరఖాస్తు చేసుకోవాలి. ఈ దరఖాస్తుతో పాటు నియామకం ఆర్డర్ కాపీ మరియు ఎపిక్ కార్డు జతపర్చాలని సూచించారు.

# ప్రతి విద్యార్థి కరాటే నేర్చుకోవాలి

## - హమ్మింగ్ బర్డ్ పాఠశాల కరస్పాండెంట్ నవీన్ కుమార్



**పాలమూరు మేజర్‌న్యూస్:** శారీరకమానసిక దృఢత్వాన్ని పెంపొందించుకునేందుకు ప్రతి విద్యార్థి కరాటే నేర్చుకోవాలని హమ్మింగ్ బర్డ్ పాఠశాల కరస్పాండెంట్ నవీన్ కుమార్ తెలిపారు. జీకే మాస్టర్ కరాటే దు ఇండియా విఐపి బ్లాక్ బెల్ట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బుధవారం వెంకటేశ్వరకాలనీలోని హుమ్మింగ్‌బర్డ్స్ పాఠశాలలో విద్యార్థులకు బెల్ట్ ఎగ్జామ్ నిర్వహించారు. బెల్టు పరీక్షల్లో మెరూన్ బెల్టును సాధించిన, రాజేశ్వరి, సాత్విక్‌కలర్ బెల్టు సాధించిన సాయి సిద్ధిక్ష, మేధాన్ష లను అభినందించి సర్టిఫికెట్లు అందజేశారు. హమ్మింగ్ బర్డ్ పాఠశాల ప్రిన్సిపల్ తేజోమయి, కరాటే బెల్ట్ ఎగ్జామినర్, కరాటే మాస్టర్‌లు ఇలియాస్, అశ్వక్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# లోకి రేవులో మద్యం, మండల కేంద్రములో 63000నగదు పట్టివేత



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని లోకిరేవు గ్రామంలో దుబ్బ సత్యం కిరాణంలో మద్యం పట్టుబడింది మరియు నవాబ్‌పేట మండల కేంద్రములో మహేష్ అనే వ్యక్తి దగ్గర 63000 వేల రూపాయలు డబ్బు పట్టుబడినట్లు ఎస్సై అభిషేక్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మహేష్ వైన్స్ షాపులో పనిచేస్తూ మండల కేంద్రములో రోడ్డు మార్గంలో వెల్తున్న సందర్భంగా పట్టుడినట్లు తెలిపారు.పూర్తి వివరాలు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అభిషేక్ రెడ్డి తెలిపారు.

# ప్రధాన రహదారుల పక్కన ఇటుక బట్టీలు

## - మామూళ్లమత్తులో అధికారులు



**నారాయణపేట టౌన్ మేజర్‌న్యూస్:** నారాయణ పేట జిల్లా కేంద్రం రహదారుల పక్కనే ఇటుక బట్టీలు ఏర్పాటు చేయడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గాలికి బూడిద కొట్టుకువచ్చి కండ్లల్లో పడడం, ఇటుకు బట్టీల నుంచి వెలువడుతున్న పొగతో రోడ్డు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఇటుక బట్టీలను ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేయడం వలన ఇటుక బట్టీల నుంచి వచ్చే దట్టమైన పొగ వల్ల రహదారులు కనిపించక వాహనదారులకు అనేక ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఇంత జరుగుతున్నా ఏ అధికారి కూడా ఇటుక బట్టిల వైపు కన్నెత్తి చూడక పోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి అక్రమ, అనుమతి లేని ఇటుక బట్టీలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఈనెల 5వ తేదీన ఉదయం 10:00 గంటలకు రైతు దీక్ష కార్యక్రమం

## - జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి



**గద్వాల మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె. అరుణమ్మ సూచన మేరకు ఈ నెల 5వ తేదీన ఉదయం 10:00 గంటలకు రైతు దీక్ష కార్యక్రమం జిల్లా బిజెపి కార్యాలయం డికె. బంగ్లాలో ఉండును. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిసెంబర్ 9న 2 లక్షలురూపాయలు రుణమాఫీ చేస్తానని క్వింటాలకు బోనస్ 500 రూపాయలు ఇస్తానని చెప్పి, రైతుబంధు 15,000 రూపాయలు,కౌలు రైతులకు 12,000 రూపాయలు మొదలైన సమస్యలపై జిల్లా కార్యాలయం లో రైతు దీక్ష చేయడం జరుగుతుంది. బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు సీనియర్ నాయకులు హాజరు కావాలని జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి అన్నారు. అలాగే ఈనెల 6వతేదీ ఉదయం 8 గంటలకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా సొంత కార్యాలయలలో ఇండ్ల పైన బిజెపి జెండా ఎగరవేయలని అన్నారు. గ్రామలలో ,మరియు పట్టణలలో మీ పోలింగ్ బూత్ పరిధిలో వచ్చే బూతు అధ్యక్షులు, పన్నా ప్రముఖులు, బూత్ కార్యదర్శిలు టిఫిన్ బైటక్ ఇంటి నుండి తీసుకు వచ్చిన టిఫిన్ మీ బూత్ పరిధిలో ఒక దగ్గర కూర్చొని భారతీయ జనతా పార్టీ గెలుపు కొరకు కృషి చేయాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్బోటే, అసెంబ్లి కి పోటీచేసిన అభ్యర్థి బలిగేర శివా రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, ఓబీసీ మోర్చా దాస్, ఐటి సెల్ కన్వీనర్ చిత్తారి కిరణ్, మండల అధ్యక్షులు హానిమి రెడ్డి, నాగప్ప, ఉప్పరి గోపాల క్రిష్ణ, సీనియర్ నాయకులు తిరుమల్ తదితరులు ఉన్నారు.

# తాగునీటి సమస్య లేకుండా చూడాలి : మండల ప్రత్యేక అధికారి వెంకటేష్





**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** వేసవి కాలంలో గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా చూసుకోవాలని మండల ప్రత్యేక అధికారి వెంకటేష్ అన్నారు బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి వెంకటేష్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో గ్రామాల్లో ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు గ్రామాల్లో జనాభా నీటి నిలువలు భగీరథ వాటర్ ట్యాంక్ ఫిల్లింగ్ చేతిపంపుల పనితీరును గుర్తించాలన్నారు మరమ్మతులకు గురైన చేతిపంపులను వెంటనే వినియోగంలోకి తీసుకురావాలన్నారు ప్రతి గ్రామ పంచాయతీ నందు తాగునీటి కుండలు ఏర్పాటు చేయాలన్నారు ఎన్ఆర్ఈజీఎస్ నిర్వహించే చోట ఓఆర్ఎస్ ప్యాకెట్లు మరియు తాగునీరు గ్రామపంచాయతీ ద్వారా అందుబాటులో ఉంచాలని ఉపాధి పనులు నిర్వహించే చోట షెడ్ ఏర్పాటు చేయాలని ఉపాధి కూలీలకు త్రాగునీరు వసతికి రూ 2.50 ప్రభుత్వం ద్వారా చెల్లిస్తారని సమావేశంలో వారు సూచించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజు నాయక్. ఎంపీడీవో గీతాంజలి ఎంపీఓ అనురాధ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని 187,610 నగదు సిజ్ చేసి గ్రీవెన్స్ కు అప్పగించిన పోలీసులు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలోని కాన్కుర్తి చెక్ పోస్ట్ వద్ద పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు వాహనాల తనిఖీలు నిర్వహించగా బుధవారం ఉదయం రైచూర్ నుండి దామరగిద్ద వస్తున్న %వీణ% మహబూబ్ అనే వ్యక్తి వాహనంలో1,87,610/-రూపాయలు పట్టుకోవడం జరిగింది అట్టి డబ్బులకు ఎలాంటి రసీదు లేనందున వాటిని గ్రివియన్ కమిటీకి పంపించడం జరిగిందని దామరగిద్ద పోలీసులు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు ఎవరు 50వేల రూపాయల కంటే ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లారాదని ఒకవేళ తీసుకువెళ్తే వాటికి సంబంధించిన తగిన పత్రాలు కలిగి ఉండాలని లేనియెడల అట్టి రూపాయలను సీజ్ చేసి గ్రివియన్ కమిటీకి పంపించడం జరుగుతుందని పోలీస్‌లు తెలిపారు.

# సమస్యల సాధనకై మత్స్యకారులు ఏకతాటిపై నిలవాలి

## - మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొండమోని సత్యం ముదిరాజ్



**లింగాల, మేజర్ న్యూస్ :** అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న మత్స్యకారుల సమస్యల సాధనకై అందరూ ఏకతాటిపై నిలవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని మండల ముదిరాజ్ ల సంఘం అధ్యక్షులు కొండమోని సత్యం అన్నారు. బుధవారంఆయన మాట్లాడుతూ వృత్తినే నమ్ముకొని జీవిస్తున్న మత్స్యకారులు తమ వృత్తిలో నైపుణ్యం సాధించినప్పుడే ప్రమాదాలను నివారించి మనుగడ సాధించవచ్చునని అన్నారు. మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వసతులను సద్వినియోగ పరుచుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని అన్నారు. అయితే మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు మంచివే అయినా కార్యాచరణలో విఫలమవుతున్నాయని అన్నారు. సొసైటీలకు ప్రభుత్వం ఇస్తున్నటువంటి చేప పిల్లలు, రొయ్యలు నాసిరకమైనవి కావడం చేత సంఘాలు లాభం పడటం కన్నా నష్టాలే చవిచూస్తూయని దాంతో మత్స్యకారులు ఆర్థికంగా బలపడాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదని అన్నారు. సంఘాలకు చేప పిల్లలకు బదులుగా నగదు రూపంలో డబ్బులు ఇచ్చినట్లయితే నాణ్యమైన చేప పిల్లలు సొసైటీ వారే కొనుగోలు చేసి చెరువులో పెంచుకుని లాభాలు పొందే అవకాశం ఎంతైనా ఉందని,ఆ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వృత్తిలో మెలుకువలు నేర్చుకునే విధంగా ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి చేరే విధంగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత సొసైటీ సభ్యులపై ఉందన్నారు. వ్యవసాయదారులకు ఇస్తున్న ఐదు లక్షల బీమా మాదిరిగానే సాధారణంగా మృతి చెందిన మత్స్యకారులకు కూడా ప్రమాద బీమా వర్తింపచేయాలని అన్నారు. ముదిరాజ్ లను బీసీ-డీ నుండి బిసి -ఏ గ్రూప్ ల చేర్చాలని డిమాండ్ చేశారు. సమాజంలో ముదిరాజ్ లంతా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుటకు అందరు ఐక్యత చాటాలని అన్నారు. వెనుకబాటు తనానికి చదువుకోక పోవడమే కారణమని అందుకోసం మూఢ విశ్వాసాల బారినుండి బయట పడి తమ పిల్లలను చదివించాలని అన్నారు. ముదిరాజ్ ల జీవితంలో ఎలాంటి మార్పులేక అన్నిరంగాలలో వెనుకబడి ఉన్నారని, పేదరికంలో మగ్గుతున్నారని అన్నారు. సమస్యల సాధన కోసం ముదిరాజ్ లు రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అన్ని రంగాలలో అభివృద్ధి చెందేవిధంగా చైతన్య వంతులు కావాలని, ఇందుకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**IN THE COURT OF MOTOR ACCIDENT CLAIM TRIBUNAL CUM I ADDL DISTRICT JUDGE:: MAHABUBNAGAR**
**O.P No. 357 of 2021**
Between:
Dasari Anuradha @ Nirmmala Anuradha and others
...Petitioner
And
Gade Ravindhar and other
...Respondent.
**NOTICE**
To,
Gade Ravindhar S/o G Pandaiah, Driver cum Owner of Tractor and Trailer bearing no TS 06 EF 6381 and AP 22 H 7626, R/o H No: 2-22/1, Billakal Village, Balmoor Mandal, Nagarkurnool District
... Respondent No. 1
Take notice that the above O.P filed for compensation under section 166 of M.V.Act, 1988 against you and another and it is posted on 18/04/2024 for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Court on 18/04/2024 at 10.30 AM the petition will be decided ex-party.
"By the order of the Court"
Date: 03/04/2024
Mahabubnagar.
**Sd/- G KARTHIK**
**B.Tech.,LL.B,**
**Advocate, H.No.7-4-5/2,**
**Venkateshwara colony,**
**Mahabubnagar.**

## చలివేంద్రం ప్రారంభించిన ప్రిన్సిపల్ శ్రీనివాస్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్** : ప్రభుత్వ డిగ్రీ కళాశాల కో ఎడ్యుకేషన్ వనపర్తి ఎన్ఎస్-ఎస్ యూనిట్ 1,2,3, 4 ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల బస్ స్టాప్, ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల దగ్గర ఏర్పాటు చేసిన అంబలి, చలివేంద్రంను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం ఒక వినూత్న ఆలోచన అని కళాశాలకు ఒక నూతన నాంది అని హర్షం వ్యక్తం చేశారు. డిగ్రీ కళాశాల బస్ స్టాప్‌కు, మాత శిశు ఆరోగ్య కేంద్రంకు దీన్ని ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్న తరుణంలో ప్రభుత్వ ప్రసూతి హాస్పిటల్‌కి వచ్చే ప్రజలకు, పేషెంట్లకు, కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటుందని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ రఘునందన్, ధామ్ సింగ్, రామకృష్ణమూర్తి, యాదగిరి గౌడ్, లెక్చరర్స్ సురేందర్‌రెడ్డి, రామ ఒబులేసు, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బూతు లేవల్ మీటింగ్ నిర్వహించిన భారతీయ జనతా పార్టీ



**రేవల్లి మేజర్‌న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బుదవారం రోజు మండల కేంద్రము లో భారతీయ జనతా పార్టీ బూతు లేవల్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సమవేషానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ వనపర్తి నియోజక వర్గ కన్వీనర్, మండల ఇంచార్జీ శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఆయన మండల పరిధిలో ఉన్న బూతు అధ్యక్షులకు, బూతు ఇంచార్జ్ లకు, బూతు లేవల్ ఏజెంట్‌లకు, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల గురించి సమీక్ష నిర్వహించారు, ఇందులో భాగంగా రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి భారత్ ప్రసాద్ ను రేవల్లి మండలం లో భారీ మెజార్టీ ఇవ్వాలని సూచించారు .ఆయన వెంట కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అజయ్ గౌడ్, కిసాన్ మోర్చ అధ్యక్షుడు జమ్ములు, మండల ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, వెంకటేష్, రాము,పరుష రాములు, మల్లేష్, నరేష్, రమేష్,కె నరేష్ మరియు ఇతర బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాగిరెడ్డి మృతి పట్ల సంతాపం తెలిపిన మాజీ మంత్రి



**రేవల్లి మేజర్‌న్యూస్:** మండల కేంద్రములోని భారాస పార్టీకి చెందిన సీనియర్ నేత పటేల్ నాగిరెడ్డి (85) అనే వ్యక్తి మృతిచెందరు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుదవారం మండల కేంద్రంలో ఉన్న వారి ఇంటికి వెళ్లి నాగిరెడ్డి పార్థీవ దేహాన్నికి పూలమాలలు సమర్పించి సంతాపం తెలిపి శ్రద్ధాంజలి ఘటించారు. నాగిరెడ్డితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, ఆయన మృతి పార్టీకి తీర్చలేని లోటు అని అన్నారు.

## 48 వ, రోజుకు చేరిన ముంపు బాధితుడు దీక్ష



**రేవల్లి మేజర్‌న్యూస్:** ముంపు గ్రామం బండరాయిపాకుల చెందిన సుకుమార్ రెడ్డి తనకు రావాల్సిన ముంపు నివాసిత పరిహారం గురించి ధర్నా చేస్తున్న విషయం తెలిసిందే, నేటికి (బుదవారం) 48వ, రోజులకు చేరుకుంది, ఇంత వరకూ కూడా సంబంధిత శాఖ అధికారుల నుంచి ఏలాంటి సమాచారం లేదు. అధికారుల తీరుకు నిరసనగా కొన్ని రోజులు అర్ధ నగ్నంగా దీక్ష కూడా చేశాడు .అయిన ఎవరు పట్టించుకోవడం లేదు. గత ప్రభుత్వం చేపట్టిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు లో రెండవ ప్యాకేజ్ ఏదుల (వీరాంజనేయ) రిజర్వాయర్‌లో బండరాయిపాకుల ముంపు గ్రామం, కానీ సంబంధిత గ్రామ పౌరులకు మౌలిక సదుపాయాల కల్పన విషయంలో ఇప్పటివరకు ప్రభుత్వ అధికారులు ఎవరూ సరిగా స్పందించకపోవడం లేదు ఎందుకు? అని అడుగుతున్నాడు. కాగా గత రెండు వారాల నుండి జిల్లా అధికారులు,మండల అధికారులు పోన్ చేస్తూ టోకెన్‌లు విడుదల అయ్యాయని, డబ్బులు అకౌంట్ లో జమ అయ్యాయని చెక్ చేసుకోవాలి అని చెప్పుతున్నారు,కానీ నేటికీ కూడా తన బ్యాంక్ అకౌంట్ జమ కలేదని ,అధికారులు ఎందుకు తప్పుడు సమాచారం ఇస్తున్నారో, ఏందువల్ల చేస్తున్నారో అర్థం కావడం లేదని.తన సమస్య పూర్తిగా తిరేవరకు ఈ దీక్ష కార్యక్రమం నిర్వహిస్తానని, టెంట్‌ను వదలి వెళ్లి ప్రసక్తి లేదని కరకండిగా చెప్తున్నని సుకుమార్ రెడ్డి తెలిపారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి : కలెక్టర్





**గోపాలపేట మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ ఆదేశించారు బుధవారం మండల కేంద్రము లో నీ ఆరోగ్య కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ఎం నగేష్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స కై వచ్చిన రోగులను ఆసుపత్రి పనితీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు ఆసుపత్రికి ప్రతిరోజు రోగులు ఎంతమంది వస్తున్నారు ఇన్ పేషెంట్ వారి గురించి వాకబ్ చేశారు తదుపరి ఫార్మసీ స్టోర్ ఇన్ సెక్షన్ పరిశీలించారు అత్యవసర మందులు నిల్వలు సరిగా మెయింటైన్ చేయాలని సూచించారు ఆస్పత్రికి వచ్చిన రోగులకు ల్యాబ్ లో పరీక్షలు చేసిన అనంతరం రిపోర్టులు సకాలంలో అందజేయాలని తెలిపారు ప్రభుత్వాసుపత్రిలో ప్రసవం కోసం వచ్చిన మహిళలను ఆరోగ్యం గురించి వైద్య సౌకర్యాల గురించి ఆరా తీశారు వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యం అందించాలని సూచించారు ఆరోగ్య కేంద్రంలోని గదులన్నీ పరిశీలించి పరిశుభ్రత పాటించాలని ఆదేశించారు వేసవిలో వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఓఆర్ఎస్ ప్యాకెట్లు మందులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. తాగునీటి సరఫరా పై తాసిల్దార్ కార్యాలయంలో ఆరా మండలంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు గోపాల్పేట తాసిల్దార్ కార్యాలయంలో తాగునీటిపై సమీక్ష నిర్వహించారు దరిచేరకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు తాగునీటి డిమాండ్ సరఫరాకు సంబంధించిన వివరాలను ఎంపీ ఓ హుస్సేన్ అప్పని అడిగి తెలుసుకున్నారు గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి కొరత ఉన్న సమయంలో ప్రత్యామ్నాయము ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గోపాల్పేట మిషన్ భగీరథ పంప్ హౌస్ సుదర్శన గోపాల్పేట మండల పరిధిలోని మిషన్ భగీరథ పంప్ హౌస్ను కలెక్టర్ సందర్శించారు పంప్ హౌస్ లో వాటర్ ట్రీట్మెంట్ సక్రమంగా జరుగుతుందా లేదా అని వాకప్ చేశారు ప్లాంట్ (డబ్ల్యూ టి పి) నీ పరిశీలించారు పంప్ హౌస్ కు విద్యుత్ సరఫరా సక్రమంగా వస్తుందా లేదా అని సిబ్బందిని అడిగారు కలెక్టర్ వెంట డి డబ్ల్యూ ఓ లక్ష్మీబాయి తహసిల్దార్ శ్రీనివాసులు ఎస్సై జగన్మోహన్ ఈ మెగా రెడ్డి ఏ ఇ లు ఉప జిల్లా వైద్య అధికారి శ్రీనివాసులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు కృష్ణకుమారి మమత తదితరులున్నారు.

## బహుజన రాజ్య స్థాపకుడు శివాజీ మహారాజ్ : ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాష్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** భారతమాత ముద్దుబిడ్డ బహుజనుల స్ఫూర్తి దాత జాతి గర్వించదగ్గ నేత భారతదేశం గర్వించదగిన మహత్తర పోరాట యోధుడు, మొఘలు సామ్రాజ్యాన్ని గడగడలాడించి రాజ్ గడ్ కోటను నిర్మించి బాహుజన చక్రవర్తి అయిన స్ఫూర్తి ప్రదాత, బహుజన రాజ్య స్థాపకుడు శివాజీ మహారాజ్ అని ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాష్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో భారతమాత ముద్దుబిడ్డ ధైర్యానికి దేశభక్తికి ధీరత్వానికి దైవభక్తికి మరాఠా సామ్రాజ చక్రవర్తి మహా పోరాటయోధుడు ఛత్రపతి వీర శివాజీ 344వ వర్ధంతిని టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాష్, మండ్ల దేవన్న నాయుడు మాట్లాడుతూ మహారాష్ట్ర పరిపాలన మొట్టమొదటి జాతీయ ప్రభుత్వాన్ని నెలకొల్పిన పరిపాలనా దక్షుడు అష్ట సూత్రాలను ప్రకటించిన 17 ఏళ్ల వయసులో మొట్టమొదటిసారి యుద్ధంచేసి బీజాపూర్ సామ్రాజ్యాన్ని సొంతం చేసుకున్న సాహస వీరుడు భరతమాత ముద్దుబిడ్డ చత్రపతి వీర శివాజీ అని వారన్నారు. మనువాదాన్ని దిక్కరించిన శివాజీ మనువాద నిబంధనలను కఠినంగా అమలులో ఉన్న ఆ కాలంలో రాజ్యాధికారాన్ని చేపట్టి తన సామ్రాజ్య చక్రవర్తి సర్వ మత సహనంతో ఉన్న చక్రవర్తి అంటరాని కులాలకు ఆయుధం లిచ్చి సైనికులుగా తీర్చిదిద్దాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, పట్టణ కౌన్సిలర్ నాగన్న యాదవ్, కవి శ్రేష్టుడువ్యాఖ్యాత డాక్టర్ నరసింహ శర్మ, తెలంగాణ రాష్ట్ర రజక సంఘం ప్రధాన కార్యదర్శి ఇటిక్యాల బండలయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు తగవుల వెంకటస్వామి, ముస్లిం మైనార్టీ నాయకుడు బాలేమియ, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ప్రదర్శన పోటీల్లో ఎంఏఎల్డి డిగ్రీ కళశాల విద్యార్థులు



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్రస్థాయి కమిషనరేట్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ హైద్రాబాద్ వారు ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం ఏర్పాటుచేసే జిజ్ఞాస ప్రదర్శన కార్యక్రమానికి ఎంఏఎల్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆంగ్ల విభాగం నుండి ప్రథమంగా రాష్ట్ర స్థాయిలో ఎన్నుకోబడిన ఆరుగురు విద్యార్థులు ఈ నెల 2న హైద్రాబాద్లోని కమిషనరేట్ ఉన్నత అధికారులు, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ల సమక్షంలో ప్రభుత్వ, కార్పొరేట్ విద్యాసంస్థలు ఆంగ్ల భాష నైపుణ్యాలను, ఉపాధి అవకాశాలను పెంపొందించడం అనే అంశంపై అనర్గళంగా జిజ్ఞాస ప్రదర్శనను పిపిటి ద్వారా విశ్లేషణాత్మకంగా, వినూత్నంగా వివరించి వారి మెప్పును పొందారు. వారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. వీరికి అమోఘంగా శిక్షణ ఇచ్చిన ఇంగ్లీష్ డిపార్ట్ మెంట్ అధ్యాపకులను విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, జెయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ యాదగిరి, ప్రొఫెసర్ రాజేంధర్ సింగ్, కళాశాల ప్రిన్సిపాల్ షేక్ కలందర్ బాషా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్ర మానికి ఆంగ్ల విభాగ అధిపతి కృష్ణమూర్తి, ఆంగ్ల విభాగ అధ్యాపకులు మల్లికార్జున్, లలిత, రాములు, రాముడు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్‌సీఐకి సకాలంలో బియ్యం ఇవ్వని రైస్ మిల్లర్లపై చర్యలు తప్పవు - తహసీల్దార్ వెంకటేశ్వర్లు



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండలంలో 2023 - 24 సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మండలంలోని మూడు రైస్ మిల్లులకు వరి ధాన్యాన్ని కేటాయించింది. ఈ ధాన్యానికి సంబంధించి రైస్ మిల్లులో వర్కింగ్ చేసి ఎఫ్‌సీఐ కి వెంటనే బియ్యాన్ని ఇవ్వాలని తహసీల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు. సకాలంలో బియ్యం ఎఫ్‌సీఐకి ఇవ్వని రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు. మోజర్ల శివారులోని విరాహి రైస్ మిల్లులో 69 ఏసీకే ల బియ్యం ఇవ్వాల్సిఉండగా ఇప్పటికే2 ఏసీకేల బియ్యాన్ని ఎఫ్‌సీఐకి పంపారని , దొడగుంటపల్లిలోని నవనీత్ సాయి ఆగ్రో ఇండస్ట్రీ 69 ఏసీకేల బియ్యాన్ని ఎఫ్‌సీఐకి ఇవ్వాల్సి ఉండగా 3 ఏసీకే లు పంపించడం జరిగిందని , వెల్టూరు శివారులోని ఎస్ఎల్ఎన్ రైస్ మిల్లు 31 ఏసీకేల బియ్యంకు గాను ఇప్పటి వరకు ఒక ఏసీకే బియ్యం కూడా ఎఫ్‌సీఐకి పంపకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని సంబంధిత మిల్లు యజమానిపై జిల్లా కలెక్టర్‌కు సమాచారం ఇచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు. గత రెండు రోజుల నుండి మండలంలోని రైస్ మిల్లులను తనిఖీ చేసిన అధికారులు బియ్యం ఎఫ్‌సీఐకి పంపే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. తహసీల్దార్ వెంట రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ తిరుపతయ్య యాదవ్ ఉన్నారు.

## అయిజ మండల ప్రైవేట్ పాఠశాలల నూతన కమిటీ ఎన్నిక



**అయిజ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల పరిధిలోనీ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల ఆధ్వర్యంలో నూతన కార్యవర్గంను ఎన్నుకోవడం జరిగింది. మండల ప్రెసిడెంట్‌గా కృష్ణవేణి హై స్కూల్‌కి సంబందించిన మధుసూదన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ గా వెంకటేష్ న్యూ గీతాంజలి హై స్కూల్, ట్రెజరర్ గా మల్లికార్జున్ శ్రీ చైతన్య హై స్కూల్ లు ఎన్నిక కావడం జరిగింది. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల పరిరక్షణ కోసం పాటు పడతాము అన్నారు. ప్రభుత్వం ద్వారా ప్రైవేటు పాఠశాలలకు లభించిన హక్కులను విధులను కాపాడతామని అన్నారు. విధిగా మండలంలోని ప్రైవేటు పాఠశాలలకు సంభందించిన యాజమాన్యాలు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ అయిజ మండల అధ్యక్షులు రమేష్, తాగూర్ తిమ్మప్ప వివిధ ప్రైవేటు పాఠశాలలకు సంబందించిన యాజమాన్యాలు పాల్గొనడం జరిగింది.

# తీరు మారని ఫిల్టర్ ఇసుక దందా తరలింపు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఇప్పటూర్ చౌటపల్లి కారూర్ మల్లారెడ్డి పల్లి గ్రామానికి సమీపంలో ఉన్న వాగులో మట్టితో ఫిల్టర్ ఇసుక తయారు చేసే వారి తీరు మారడం లేదు.అధికారులు జరిమానాలు విధించినా కేసు నమోదు చేసినా తమకేమీ కొత్తకాదు ఎన్ని సార్లు జరిమానాలు విధించినా కేసు నమోదు చేసినా తిరిగి ఫిల్టర్ ఇసుక తయారు చేస్తున్న తతంగం కొనసాగిస్తామని ధీమా తో ఉన్నారు.యతేచ్ఛగా రాత్రి సమయంలో టిప్పర్ లు, ట్రాక్టర్ లతో తమ వ్యాపారాన్ని మరింతగా పెంచుకుంటూ ఉన్నారు.ఫిల్టర్ దందా చేసే వారిపై రెవెన్యూ, పోలీసు అధికారులకు సంప్రదించగా తహశీల్దార్ నాన్య నాయక్ మాట్లాడుతూ ఇసుక సరఫరా చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసామని ఏ ఏ గ్రామంలో ఫిల్టర్ ఇసుక తయారు చేస్తున్నారు సంబంధించిన వారి సర్వే నంబర్ లు సేకరించి వారికి నోటీసులు జారీ చేస్తామని మీడియా దృష్టికి తెచ్చారు.పట్టుబడిన వారికి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రము రేవల్లి గ్రామంలో రెండు రోజుల క్రితం బిజెపి బూత్ అధ్యక్షుడు లింగస్వామి తండ్రి నిరంజన్ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బిజెపి వనపర్తి నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ బుదవారం రోజు లింగస్వామి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యుల పరామర్శించి.ఆయన లింగుస్వామి నీ ఓదార్చి ధైర్యం చెప్పారు.ఆయన వెంట మండల అధ్యక్షుడు అజయ్ గౌడ్, రేవల్లి గ్రామ బిజెపి నాయకులు, మండల ఉపాధ్యక్షులు రాము, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు పరుశురాం, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ఎక్కే జమ్ములు, బిజెపి సీనియర్ నాయకులు కురపాల వెంకటేష్, రమేష్ ,నరేష్, మల్లేష్,పాల్గొన్నారు.

# సీఎంకి కృతజ్ఞతలు : జవాన్ యాదయ్య కుటుంబసభ్యులు



**వంగూరు మేజర్‌న్యూస్:** కొండారెడ్డి పల్లి గ్రామానికి చెందిన జవాన్ యాదయ్య కుటుంబ సభ్యులు బుధవారం సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో జవాన్ యాదయ్య దేశభద్రత కోసం విధి నిర్వహణలో దుండగుల కాల్పుల్లో మరణించడం జరిగింది. మృతి చెందిన జవాన్ యాదయ్య కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం నుండి శాఖా పరమైన సహాయం అందించారు తప్ప రాష్ట్ర ప్రభుత్వం నుండి అందాల్సిన సహాయం అందలేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సీఎం గా రేవంత్ రెడ్డి అయ్యాక దేశం కోసం ప్రాణాలర్పించిన జవాన్ యాదయ్య భార్య సుమతమ్మకు ఉద్యోగంతో పాటు 5 ఎకరాల భూమిని కేటాయించడం జరిగింది. దీంతో యాదయ్య భార్య సుమతమ్మ కూతుళ్లు సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లి కృతజ్ఞతలు తెలిపారు.

# మత్స్యకారుల అభివృద్ధికై కృషి
## - నియోజకవర్గ ఫిషర్మెన్ఇంఛార్జి తెలుగు వెంకటేష్



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** పార్లమెంట్ ఎన్నికల సందర్బంగా కాంగ్రేస్ పార్టీ అధిష్టానం దేవరకద్ర నియోజకవర్గం ఫిషర్మెన్ ఇంఛార్జిగా చిన్న చింతకుంట మండలం పర్దిపూర్ గ్రామానికి చెందిన తెలుగు వెంకటేష్ వైస్ ఇంఛార్జి గా సంద వెంకటేష్ లను నియమించారు ఈ మేరకు టిపిసిసి ఫిషర్మెన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు .ఈ సందర్బంగా తెలుగు వెంకటేష్ మాట్లాడుతూ నన్ను దేవరకద్ర నియోజకవర్గ టీపీసీసీ ఫిషర్మెన్ ఇంఛార్జి గా నియమించిన టీపీసీసీ అధ్యక్షులు, తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రి .రేవంత్ రెడ్డికి తన నియామకానికి సహకారం చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. వీరి సహకారంతో నియోజకవర్గంలోని మత్స్యకారుల అభివృద్ధికై తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత కేసు నమోదు

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గుండూరు వాగు నుండి అదే గ్రామానికి చెందిన బీరప్ప తన ట్రాక్టర్ లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న విషయం తెలుసుకొని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు, అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, వంశీ చందర్ రెడ్డి



**మక్తల్, మేజర్ న్యూస్:** పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని షరీఫా మజీద్ నందు మక్తల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏ. రవికుమార్ ఆధ్వర్యంలో మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగింది, ఇట్టి ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చల్లవంశీచందర్ రెడ్డి మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి పాల్గొన్నారు, పవిత్ర రంజాన్ మాసంలో ముప్పై రోజులు ఉపవాస దీక్ష చేపట్టి, ప్రతి ఒక్క జీవితాల్లో వెలుగులను నింపాలని, ఎవరికి ఏ ఆపదలు రాకూడదని, వచ్చిన ఆపదలను తొలగించాలని అల్లాతో ప్రార్థనలు చేస్తూ చాలా పవిత్రంగా నమాజ్ చేయడం జరుగుతుంది, ఇట్టి ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు జి.బాలకృష్ణారెడ్డి, యం. రామారావు జి.లక్ష్మారెడ్డి, పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, నాగరాజు గౌడ్, బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి, గోపాల్ రెడ్డి, అయూబ్ ఖాన్, మహమ్మద్ నూరుద్దీన్, ఫయాజ్ ,అసముద్దీన్, అబ్దుల్ రెహమాన్, సాదిక్, పీర్ పాషా ,శాలం, రహీం పటేల్, మజీద్ కమిటీ సభ్యులు హమీద్ సబ్, అయూబ్ , బాబా, అన్వర్ హుస్సేన్, ఏయ్యా, పార్టీ ముఖ్య నాయకులు గొల్లపల్లి నారాయణ ,మందుల నరేందర్, బోయ వెంకటేష్, కట్ట వెంకటేష్, వల్లంపల్లి లక్ష్మన్న, బిల్డర్ తాయప్ప, వాకిటి శ్యామ్ ,వాకిటి హనుమంతు, పంచలింగాల నాగేష్ ,రవికుమార్, కల్లూరి గోవర్ధన్, నాయకులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాగాళ్ళు కొత్త ఆలోచనలతో సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు : సైబర్ క్రైమ్ డి.ఎస్పీ పి. సత్తయ్య



**గద్వాల మేజర్ న్యూస్ :** వాట్సప్ గ్రూప్ లలో లేదా వ్యక్తిగత నెంబర్ లకు అపరిచిత వ్యక్తుల నుండి ఎస్ఎంఎస్, ఇమెయిల్స్ ద్వారా గాని,వాట్సాప్ ,ట్విట్టర్ ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్ ను క్లిక్ చేసి సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కొద్దు సైబర్ మోసం జరిగిన వెంటనే స్పందించి 1930 కి కాల్ చేస్తే మోసపూరిత డబ్బు సైబర్ నేరగాళ్ల చేతికి పోకుండా ఫ్రీజ్ చేయవచ్చు, ఎంసిఆర్‌పి పోర్టల్ www.cybercrime.gov.inలో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారు. సైబర్ క్రైమ్ డి.ఎస్పీ పి.సత్తయ్య. యోనా, ఇతర బ్యాంక్ యాప్ ల పేరుతో మీ పాన్ కార్డు ను అప్డేట్ చేసుకోవాలని వచ్చే బ్లూ కలర్ లింకు మెసేజ్ లను మొబైల్ వినియోగదారులు క్లిక్ చేసి వారు అడిగే వివరాలు ఎంట్రీ చేసి సైబర్ క్రైమ్ కు గురై తమ విలువైన డబ్బులు పోగొట్టుకోవద్దని జిల్లా హైదరాబాద్ సైబర్ క్రైమ్ డి. ఎస్పీ పి. సత్తయ్య హాస్పిటల్ సిబ్బందికి సూచించారు. బుధవారం జిల్లా ఎస్పీ రితిరాజ్, ఆదేశాల మేరకు సైబర్ జాగృతి దివాస్ సందర్భంగా డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్ బ్యూరో అధ్వర్యంలో జిల్లా ఏరియా హాస్పిటల్ లోని వైద్య సిబ్బందికి సైబర్ నేరాలకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై హైదరాబాద్ సైబర్ క్రైమ్ డి.ఎస్పీ పి.సత్తయ్య , జిల్లా పోలీస్ కార్యాలయ సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ రాజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డి. ఎస్పీ మాట్లాడుతూ. కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానం తో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. డబ్బుల పోయాక బాధపడటం కంటే అవగాహనా తో వ్యవహరించి జాగ్రత్త గా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం లో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కిశోర్ కుమార్, డాక్టర్ ఉషాలి, సైబర్ సెల్ సిబ్బంది రమేష్ చారి, 50 మంది హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహబూబూబ్‌నగర్ పార్లమెంట్ బరిలో బీసీ సమాజ్ - బిసి సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** త్వరలో జరగబోవు ఎన్నికల్లో మహబూబూబ్ నగర్ పార్లమెంటు బరిలో బీసీ సమాజ్ పోటీలో ఉంటుందని బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు అన్నారు. బుధవారం పట్టణంలోని ఓ ప్రైవేట్ కన్వెన్షన్ హాల్లో విలేకరులతో మాట్లాడుతూ ,అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు మహబూబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థులుగా రెడ్డి సామాజిక వర్గాలకు కేటాయించడం పట్ల తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తూ తాము ఎన్నో రోజులుగా మహబూబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సభలు, సమావేశాలు, రౌండ్ టేబుల్ సమావేశాలు, ప్రజా గర్జనల పేరుతో అన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు వినతి పత్రాలతో పాటు బీసీ అభ్యర్థులకు సీట్లు కేటాయించాలని కోరారు. కానీ అన్ని రాజకీయ పార్టీలు అగ్రవర్ణాలకే కేటాయించడంతో మహబూబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో ఉన్న 65 శాతం ఉన్న బీసీ జనాభాను దృష్టిలో పెట్టుకొని ఈసారి ఎంపీ బరిలో బీసీ సమాజ్ ఉంటుందన్నారు. బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబూబ్ నగర్ అధ్యక్షుడు శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ, మహబూబూబ్ నగర్ పార్లమెంటు పరిధిలో ఎన్నో రోజులుగా బీసీ సమాజ్ ఆధ్వర్యంలో చేపడుతున్న పలు కార్యక్రమాలు రౌండ్ టేబుల్ సమావేశాలు,ప్రజా గర్జనలకు చాలా పెద్ద ఎత్తున బీసీ సమాజం నుంచి స్పందన వచ్చిందన్నారు.ఇదే స్ఫూర్తితో ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీసీ సమాజ్ బరిలో ఉంటూ బీసీలను చైతన్యవంతం చేస్తూ ఏకతాటిపైకి తీసుకువచ్చి ఈసారి పార్లమెంట్ కు బీసీ నీ గెలిపించి బీసీల ఆత్మగౌరవాన్ని కాపాడుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో జాంద్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సారంగి లక్ష్మీకాంత్, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు ధనరాజ్, నీలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పురుషోత్తం, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు డీకే నాయి, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్లు సవారి సత్యం, రుద్రారం సత్యం, బీసీ సమాజ్ దేవరకద్ర కన్వీనర్ శేఖర్, ఆరెకటి సంఘం నాయకులు శ్రీనివాస్, సాగర సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రణిల్ చందర్, బీసీ సభ్యులు రఘు, విశ్వనాథ్, తిరుపతయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాలకు వాటర్ ఫిల్టర్ వితరణ



**దేవరకద్ర ( కౌకుంట్ల )మేజర్ న్యూస్:** వేసవి దృష్ట్యా విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేవరకద్ర మండలం లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాలకు స్టీల్ వాటర్ ఫిల్టర్ ను బహూకరించారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శిక్షణ ఫౌండేషన్ దేవరకద్ర బ్లాక్‌కో ఆర్డినేటర్ జగ్గప్ప తన చేతుల మీదుగా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు వాటర్ ఫిల్టర్‌ను అందజేశారు. నిర్వహించిన సభలో జగ్గప్ప మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో విద్యాభివృద్ధిని పెంచేందుకు ఇ. ఎస్.రామ్మూర్తి నేతృత్వంలో శిక్షణ ఫౌండేషన్ నిరంతరం పనిచేస్తుందని అన్నారు. ప్రేరణ, ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాల ద్వారా 1 నుంచి 8. విద్యార్థుల్లో తెలుగు, ఇంగ్లీషు, గణితంలో కనీస సామర్థ్యాలు సాధించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. శిక్షణ ఫౌండేషన్ ద్వారా ప్రతి విద్యార్థికి మొదటి స్థాయిలో మూడు, రెండవ స్థాయిలో మూడు అభ్యసన సాధన పుస్తకాలు పూర్తి చేయడంలో మెరుగైన ఫలితాలు సాధించిన లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాల కు వాటర్ ఫిల్టర్ ను బహుమానంగా అందజేసినట్లు జగ్గప్ప తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు శిక్షణ ఫౌండేషన్ చేయూత నివ్వడం అభినంద నీయమని పాఠశాల ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్ అన్నారు. పాఠశాల హెచ్ ఎం జి.వెంకటేశ్వర్లు తో కలిసి శిక్షణ ఫౌండేషన్ బ్లాక్ కో ఆర్డినేటర్ జగ్గప్పను శాలువతో సత్కరించారు. ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం జి.వెంకటేశ్వర్లు, ఉన్నత పాఠశాల ఇంచార్జీ హెచ్ ఎం అస్రఖాద్రి, ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్, బాసిద్ , ఎస్.కల్పన, విద్యా వాల%శీ%టీర్ వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకకు రాఘవేందర్ నాయక్ ఆర్థిక సహాయం



**రాజాపూర్ మేజర్‌న్యూస్:** సింగమ్మగూడగ్రామపంచాయతీ రాత్లావత్ తాండకి చెందిన రాత్లావత్ రాములు నాయక్ కుమార్తె రాత్లావత్ శ్రీదేవి వివాహ వేడుకలకు గాను సింగమ్మగూడ తాండకి చెందిన గ్రామయువనాయకులు లిసభావత్ రాఘవేందర్ బుధవారం వివాహ వేడుకలకు గాను అక్షరాల 10,000 వేల రూపాయలు వారికి ఇవ్వడం జరిగింది. సింగమ్మగూడ గ్రామపంచాయతికి చెందిన గ్రామ పెద్దలు, సభావత్ రాములు నాయక్, సభావత్ వాచ్య నాయక్, సభవత్ శ్రీనివాసులు, సభావత్ ,బాబు నాయక్, బాలు, బాబు, రమేష్, శివకుమార్, నరేష్, రమేష్,శివ ,వెకటేష్, రమేష్, గణేష్, దశరథ్, రాహుల్ మరియు తండా వాసులు యువకులు పాల్గొనడం జరిగింది.

# పేదింటి ఆడబిడ్డకు అండగా నిలిచిన బాల్య మిత్రులు



**పెద్దమందడి, మేజర్‌న్యూస్ :** పేదింటి ఆడబిడ్డ పెళ్లికి బాల్య మిత్రులు అండగా నిలిచారు. పెద్దమందడి జిల్లా పరిషత్ పాఠశాలలో 1996-1997 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులలోని ఒక కుటుంబంలో ఆడబిడ్డ వివాహం జరుగుతుందని వారు కొన్ని అనివార్య కారణాల వల్ల కుటుంబ పరిస్థితుల ప్రభావం వల్ల తండ్రి మరణంతో ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నారని మనిగిల్ల గ్రామానికి చెందిన పూర్వపు విద్యార్థిని పద్మ స్నేహితులు ఆదుకోవాలని 1996-1997 పదవ తరగతి వాట్సాప్ గ్రూపులో మెసెజ్ చేశారు. ఇందుకు స్పందించిన మిత్రులు ఒకటి రెండు రోజుల్లోనే రూ.20వేల నగదు జమ చేశారు. బుధవారం పెళ్లి కూతురు ఇంటికి వెళ్లిన పూర్వ విద్యార్థులు పద్మ , ఆనంద్ అలియాస్ నాగరాజు, రమేష్, గోవింద్ రెడ్డి లు నగదును అందజేశారు.

## మానపాదులో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు



**మానవపాడు మేజర్‌న్యూస్:** ప్రజలకు భరోసా కల్పించేందుకు కేంద్ర బలగాలతో కవాతు నిర్వహిస్తున్నామని ఐటీబిటీ ఇంచార్జ్ కైలాస్ అన్నారు. బుధవారం మానవపాడు మండలంలో మానవపాడు అమరవాయి, గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమాల ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలకు భరోసా కల్పించేందుకు కవాతు నిర్వహించమని అన్నారు. గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలకు నమ్మకం కలిగించేందుకు ఈ కవాతు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చంద్రకాంత్, కేంద్ర సాయుధ బలగాలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం హుండీ లెక్కింపులో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు



**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేట మండల పరిధిలోని శ్రీశైలం ఉత్తరముక ద్వారమైన శ్రీ ఉమా మహేశ్వర దేవస్థానంలో బుధవారం హుండీ లెక్కింపు ఉదయం ప్రారంభమైంది. హుండీ లెక్కింపు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాపురం రాజేందర్ మరియు మండల అధ్యక్షుడు దొడ్ల నరసయ్య యాదవ్ పార్టీ నాయకుల సమక్షంలో ఆలయ చైర్మన్ కందూరు సుధాకర్, ఆలయ ఈవో శ్రీనివాసరావు లో దేవస్థానంలో ఉన్న హుండీని తీసి లెక్కింపు ప్రారంభించారు. ఆలయ హుండీ లెక్కింపులో కాంగ్రెస్ నాయకులతో పాటు ఆలయసిబ్బంది అధికారులు అర్చకులు పాల్గొన్నారు. హుండీ లెక్కింపు సందర్భంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధ్యక్షులు రాజేష్, బిసి సెల్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్, మరియు బ్యాంక్ అధికారులు తదితరులు ఉన్నారు.

## ఏజెన్సీ ప్రాంతాల్లోని గ్రామాల్లో బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలి

**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట మండల పరిధిలోని ఏజెన్సీ గ్రామాలైన బక్క లింగయ్య పల్లి, ఘన్పూర్, మన్నె వారి పల్లి, కోర్ర తండా, గ్రామాలలో బస్ స్టేజి వద్ద బస్ షెల్టర్ నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజల కోరుతున్నారు బస్సు షెల్టర్ లేకపోవడంతో రహదారిపై నిలబడాల్సి వస్తుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్సు సెంటర్ లేకపోవడంతో ఎండాకాలం వర్షాకాలం చాలా ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే సంబంధిత ఆర్టీసీ అధికారులు స్పందించి బస్సు స్టేజ్ వద్ద షెల్టర్లు (ప్రయాణికుల ప్రాంగణం) ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## ప్రతి ఒక్కరు దైవ మార్గంలో నడవాలి

### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరు దైవ మార్గంలో నడవాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ మల్లయ్య స్వామి కళ్యాణోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని, స్థానిక నాయకులను శాలువతో ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో నాయకులు బృంగి ఆనంద్ కుమార్, జిల్లెల రాములు, దామోదర్ గౌడు, సురేందర్ రెడ్డి, ఆలయ నిర్వాహకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందడం జరిగిందని ఎస్సై మాధవరెడ్డి బుధవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు వంగూరు మండల కేంద్రానికి చెందిన ప్రదీప్ రావు (35) మంగళవారం రాత్రి 7 గంటల సమయంలో జెపి నగర్ మీదుగా బైక్ పై వంగూరు వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు, మృతుని భార్య వెంకట నాగ మధు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మాధవరెడ్డి పేర్కొన్నారు

## ఈనెల 3 నుండి 8 వరకు శిక్షణా తరగతులు : జిల్లా ఎన్నికల అధికారి



**నాగర్‌కర్నూలు, మేజర్‌న్యూస్:** లోకసభ ఎన్నికలను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని పోలింగ్ రోజున చేయవలసిన విధులు, బాధ్యతలపై ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పూర్తి అవగాహన కలిగివుండాలనిజిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కలెక్టర్ ఉదయ్ కుమార్,అన్నారు. బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధులు, బాధ్యతలపై ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి అధ్యక్షతన నిర్వహిచారు. నాగర్ కర్నూల్ ,కోల్లాపూర్, కల్వకుర్తి ,అచంపేట్ , పీవో, ఏపీవో లకు శిక్షణా కార్యక్రమ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్,మాట్లాడుతూ, పోలింగ్ రోజున నిర్వహించే విధుల పట్ల, ఇవిఎం యంత్రాల పట్ల పూర్తి అవగాహన పొందాలని తెలిపారు. జిల్లాలో నాలుగు నియోజకవర్గాలు సంబంధించి పిఓపిఓ సిబ్బంది మొదటి విడత శిక్షణ కార్యక్రమంలో2417. మంది పాల్గొంటారని తెలిపారు. పోలింగ్ ఏజెంట్లకు సీక్రెట్‌ఓటింగ్, పోలింగ్ నియమాలపై వివరించాలని, పోలింగ్ ప్రారంభానికి 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ నిర్వహించే విధానంపై వారికి వివరించాలని, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ జరపాలని, మాక్ పోలింగులో 50కి తక్కువ కాకుండా ఓట్లు వేయాలని, రిజల్ట్ చూసిన తర్వాత ఈవీఎం యంత్రాన్ని క్లియర్ చేయాలని, అనంతరం అసలైన పోలింగుకు సన్నద్ధం కావాలని సూచించారు. బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వి.వి.ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడంపై అవగాహన ఉండాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాల్సిందిగా జిల్లా కలెక్టర్ తెలిపినారు. అనంతరం పోలింగ్ సిబ్బంది ప్రకాశం అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన కొన్ని లోటు పోతలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా సంబంధిత అధికారులకు తక్షణమే ఆదేశాలు జారీ చేస్తామని తెలిపినారు. ఈ శిక్షణలో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, శిక్షణ నోడల్ అధికారి గోపాల్ నాయక్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి: ఎస్పీ యోగేష్ గౌతమ్





**నారాయణ పేట టౌన్ మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రతినెలలో మొదటి బుధవారం సైబర్ నేరాలపై గ్రామాలలో ప్రజలకు, స్కూల్, కళాశాలలో విద్యార్థులకు, కాలనీలలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి, సైబర్ నేరానికి గురైతే 1930 గుర్తుకు రావాలి. హెూటల్ రూమ్స్, టెంపుల్ టికెట్స్ మరియు ట్రైన్ టికెట్స్ బుకింగ్స్ కోసం ఆన్లైన్లో సెర్చ్ చేస్తున్నారా? జాగ్రత్త సైబర్ మోసగాళ్లు గూగుల్ యాడ్స్ కొనుగోలు చేసి నకిలీ నెంబర్లు పోస్ట్ చేస్తున్నారు. అందులో ఉన్న నకిలీ నంబర్లకు కాల్ చేస్తే సైబర్ మోసగాళ్లు బుకింగ్ కోసం ముందుగా కొంత డబ్బులు కట్టాల్సి ఉంటుందని మీకు క్యూఆర్ కోడ్ పంపించి దానికి డబ్బులు పంపించమంటారు వాళ్ళు చెప్పింది నమ్మి క్యూఆర్ కోడ్ కు స్కాన్ చేసి డబ్బులు పంపించకండి అది సైబర్ నేరగాళ్ల పని అని గుర్తుంచుకోండి. కస్టమర్ కేర్ నెంబర్ను సంబంధిత వెబ్సైట్ నుండి మాత్రమే తీసుకోవాలి సైబర్ నెరజాలు గూగుల్ నందు నకిలీ కస్టమర్ కేర్ నెంబర్లను ఉంచి సైబర్ మోసాలకు పాల్పడుతున్నారు జాగ్రత్తగా ఉండలని మీకు కాల్ చేసి కస్టమర్ కేర్ వాళ్లు ఏదైనా లింక్స్ ద్వారా కానీ ఫోన్ కాల్ లో గాని మీ బ్యాంక్ వివరాలు అడిగినా లేదా ఏదైనా యాప్ ఇన్స్టాల్ చేయమని చెప్పినా వాళ్ళు సైబర్ మోసగాలని గుర్తించండి. పోలీసులు జిల్లా పరిధిలో ప్రజలకు, విద్యార్థులకు సైబర్ నేరాలపై ఈరోజు విస్తృతంగా అవగాహన కల్పించి సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరానికి గురైనట్లయితే 1930, గుర్తుకు రావాలి వెంటనే 1930 లేదా డయల్ 100 కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## వేసవిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున, తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం నుండి ఎండ దెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ఎండల్లో బయట తిరగకుండా జాగ్రత్త వహించాలని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని, మద్యాహ్నం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల మద్యలో ఎట్టి పరిస్థితులలో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు తెలిపారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటితో పాటు ఓ.ఆర్.ఎస్. ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడు కోవచ్చన్నారు. చర్మం పై ఎర్రటి దద్దుర్లు, చర్మం పొడిబారడం లాంటివి చర్మం పై వస్తున్న మార్పులను గమనించాలని, అధిక శరీర ఉష్ణోగ్రత, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే సమీప ప్రభుత్వ ఆసుపత్రులలో సంప్రదించి చికిత్స, అవసరమైన మందులు పొందాలని అన్నారు. ఓ.ఆర్. యస్. ప్యాకెట్లు, ఫ్లూయిడ్స్ అవసరమైన అన్ని రకాల మందులు ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఈ వేసవి కాలంలో జాగ్రత్తలు పాటిస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ కోరారు.

## పకడ్బందీగా వాహనాలు తనిఖీ నిర్వహించాలి: డి.ఎస్.పి ఎన్ లింగయ్య





**మరికల్ మేజర్ న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జిల్లాలో ఏర్పాటుచేసిన రాష్ట్ర సరిహద్దు బోర్డర్ చెక్ పోస్టులు అంతర్ జిల్లా బోర్డర్ చెక్పోస్టుల వద్ద వాహనాలు తనిఖీలు పకడ్బందీగా నిర్వహించి సంబంధిత వివరాలు రిజిస్టర్లో నమోదు చేయాలని డి.ఎస్.పి తెలిపారు. ఈరోజు సాయంత్రం మరికల్ మండలం పెద్ద చింతకుంట పరిధిలోని అంతర్ జిల్లా చెక్పోస్ట్ అయిన లాల్కోట చెక్పోస్ట్ ను డిఎస్పి లింగయ్య ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అనంతరం డీఎస్పీ పోలీసులతో పాటు వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జిల్లాలోని చెక్ పోస్ట్ ల వద్ద పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు (%఑దీూ%) అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలని డిఎస్పి తెలిపారు. చెక్ పోస్ట్ ల వద్ద వాహనాలలో అక్రమంగా నగదు, మద్యం, ఇతర విలువైన బంగారు, ఎలక్ట్రానిక్ వస్తువులు రవాణా జరగకుండా పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని పోలీసు అధికారులకు సూచించారు. అలాగే ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు ఎవరు 50వేల రూపాయల కంటే ఎక్కువ డబ్బులను తమ వెంట తీసుకువెళ్లరాదని ఒకవేళ డబ్బులను తీసుకువెళ్తే వాటికి సంబంధించిన పత్రాలను కలిగి ఉండాలని లేనియెడల వాటిని సీజ్ చేసి గ్రీవియస్ కమిటీకి పంపించడం జరుగుతుందని డిఎస్పి తెలిపారు. డిఎస్పి తో పాటు మరికల్ ఎస్సై మురళి, పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు తదితరులు పాల్గొన్నారు.

## 6 నుండి పోలింగ్ సిబ్బందికి శిక్షణ

### - మూడు నియోజక వర్గాల్లో 4807 మందికి శిక్షణ - మొదటి శిక్షణలో పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు

**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లాలోని మూడు నియోజక వర్గాల పోలింగ్ సిబ్బందికి ఈ నెల 6 నుండి 8 వరకు మొదటి శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నారు. జిల్లా కలెక్టర్ రవి నాయక్ ఆదేశానుసారం ప్రిసైడింగ్ అధికారులు, సహాయక ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులకు మూడు కళాశాలల్లో శిక్షణా శిబిరాలను ఏర్పాటు చేసారు. మహబూబ్ నగర్ నియోజక వర్గం వారికి ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో 2087 మందికి, జడ్చర్ల నియోజక వర్గం వారికి బీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో 1376 మందికి, దేవరకద్ర నియోజక వర్గం వారికి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 1344 మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా శిక్షణా నోడల్ అధికారి డా.శ్రీధర్ సుమన్ తెలిపారు. ఆయా పోలింగ్ సిబ్బందికి నిర్ధారిత తేదీల్లో రోజుకు రెండు విడతలుగా శిక్షణ ఇవ్వనున్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ శిక్షణా కార్యక్రమంలో 1233 పీఓలు, 1219 ఏపీఓలు, 2355 మంది ఓపీఓ లకు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణకు గాను 6గురు జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు, 26 మంది మాస్టర్ ట్రైనర్లు, 26 మంది సాంకేతిక సిబ్బంది శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఎన్నికల శిక్షణకు వచ్చే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించిన ఫారం-12 దరఖాస్తు చేసుకోవాలి. ఈ దరఖాస్తుతో పాటు నియామకం ఆర్డర్ కాపీ మరియు ఎపిక్ కార్డు జతపర్చాలని సూచించారు.

## క్రీడా ప్రాంగణం.. నిర్వహణ అద్వానం






**గండీడ్ మేజర్‌న్యూస్:** జంగంరెడ్డి పల్లి గ్రామంలో పిచ్చి మొక్కలకు నిలయమైన క్రీడా ప్రాంగణం పట్టించుకోని అధికారులు,గ్రామాలలో యువత,విద్యార్థులకు క్రీడలలో నైపుణ్యం పెంపొందించుకోవడానికి, ఆరోగ్యమైన జీవితం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి క్రీడా ప్రాంగణా లను ఏర్పాటు చేసింది. జంగంరెడ్డి పల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన క్రీడా ప్రాంగణంలో పిచ్చి మొక్కలకు నిలయంగా మారడంతో ఆటలు ఆడేందుకు ఉపయోగం లేకుండా పోయింది. క్రీడా ప్రాంగణంలో వాలీబాల్, ఖోఖో, కబడ్డీ కోర్టులు ఏర్పాటు చేసి క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు ఉపయోగపడే విధంగా చేయాలి గాని వాలీబాల్ కోర్టు స్తంభాలు మాత్రమే పాతి, సింగిల్, డబుల్ బార్లు ఏర్పాటు చేసి చేతులు దులిపేసుకున్నారు.కానీ ఎన్నడూ నిర్వహణ బాధ్యతలు చేపట్టలేదు,క్రీడా ప్రాంగణం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా పనిచేయాలి

### - ముఖ్య కార్యకర్తల సమావేశంలో పార్లమెంట్ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



మిడ్జిల్ మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మంశి చందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి స్వగృహంలో ముఖ్య కార్యకర్తల ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాల కంటే రెట్టింపు ఫలితాలు వచ్చే విధంగా కార్యకర్త కష్టపడి పనిచేయాలని కష్టపడ్డ కార్యకర్తలు కంటికి రెప్పల కాపాడుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను గడపగడపకు తీసుకెళ్లాలని విషయంలో ఓటర్లను చైతన్య పరచాల్సిన బాధ్యత ఏజెంట్లు తీసుకోవాలన్నారు మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి వంశి చందర్ రెడ్డి మంచి మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు మహమ్మద్ గౌస్ నర్సింలు రాజారెడ్డి నాయకులు రబ్బాని మల్లికార్జున్ రెడ్డి ఎడ్ల శంకర్ పాండు జంగయ్య ఉస్మాన్ పర్వతాలు శంకర్ నాయక్ ఆయా గ్రామాల నుండి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

### - గన్ని బ్యాగులు తేమ కొలిచే యంత్రాలు వేయింగ్ మిషన్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి - కలెక్టర్





**గోపాలపేట మేజర్ న్యూస్ :** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించి ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ అధికారులకు ఆదేశించారు బుధవారం మండల కేంద్రంలోనిదన్‌సింగ్ తండాలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అద నపు కలెక్టర్ రెవిన్యూ ఎం నగేష్ ప్రత్యేక అధికారి లక్ష్మీబాయితో కలిసి ప్రారంభించారు కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు మౌలిక సౌకర్యాలు కల్పించాలని గన్ని బ్యాగులు తేమ కొలిచే యంత్రాలు వేయింగ్ మిషన్లు సరి సరిపడు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధిక సంఖ్యలో హమాలీలను ఉంచుకోవాలని ఆదేశించారు ధాన్యాన్ని రైతుల నష్టపోకుండా కేటాయించిన మిల్లులకుతరలించే విధంగా పక్క ప్రణాళికతో పర్యవేక్షణ జరపాలని సూచించారు ఆరుగాలం శ్రమించి పంట సాగు చేసిన అన్నదాతలు ఎట్టి పరిస్థితిలోనూ నష్టపోకుండా కనీసం మద్దతు ధర కల్పించి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చే రైతులకు తాగునీరు చలువ నీడ తోపాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు కొనుగోలు కేంద్రానికి ఎంత ధాన్యం రావచ్చు అని ఇన్చార్జిని ఆరా తీయగా 20,000 బస్తాలు రావచ్చని అంచనా ఉన్నదని తెలిపారు అనంతరం తండాలో సాగునీటి సరఫరాపై పంచాయత్ సెక్రెటరీ వివరాలు అడిగి తెలుసుకున్నారు ఎట్టి పరిస్థితుల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని ముందుగానే చర్యలు చేపట్టాలని సూచించారు అనంతరం తాసిల్దార్ కార్యాలయం కి వెళ్లి అక్కడ పరిస్థితులను పరిశీలించారు కార్యాలయానికి ఎందుకు వచ్చారని అక్కడున్న రైతులను విచారించారు రిజిస్ట్రేషన్ కి వచ్చామని తెలిపారు ఓ రైతు పంటలు ఎండిపోతున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో యాసంగి సీజన్ పంట వేసుకోవద్దని ముందే చెప్పాము కదా అని మరి ఎందుకు వేసుకున్నారని రైతును అడిగారు వృద్ధుడు పొలం కొంటున్నావా అమ్ముతున్నావా అని అడగగా కొడుకుకు విరాసత్ చేస్తున్నాను అని చెప్పగా ఆరోగ్యంగా ఉన్నావు కదా ముందుగా ఎందుకు చేస్తున్నావు చేసిన తర్వాత నీ పరిస్థితి ఏంటి అని వృద్ధ రైతుకు సలహా ఇచ్చారు కార్యాలయం వచ్చిన వారికి కూర్చోవడానికి బెంచీల ఏర్పాటు చాలా బాగా చేశావని తాసిల్దారును మెచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసులు తిలక్ రెడ్డి పంచాయతీ సెక్రెటరీ బాలరాజు తదితరులున్నారు.

## మూల్యాంకనానికి హాజరుకాని ఉపాధ్యాయులపై క్రమశిక్షణ చర్యలు : డీఈఓ గోవిందరాజులు



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** పదో తరగతి పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం బుధవారం ప్రారంభమైంది. లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో తొలి రోజు నిర్వహించిన మూల్యాంకనాన్ని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజులు పర్యవేక్షించారు. డీఈవో మాట్లాడుతూ 10 వరకు ఇది కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 1,53,753 సమాధాన పత్రాలు జిల్లాకు చేరాయని తొలిరోజు 4,864 జవాబు పత్రాల మూల్యాంకనం చేయడం జరిగిందని తెలిపారు. ఈవిధులకు 765 మంది ఉపాధ్యాయులను నియమించామన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని అన్ని వసతులు కల్పించినట్లు డీఈవో తెలిపారు. మూల్యాంకనం నిర్వహించే ఉపాధ్యాయులకు పలు రకాల సూచనలు చేస్తూ విద్యార్థుల తప్పులు ఎత్తి చూపడం కాకుండా విద్యార్థి ఆలోచనను గుర్తించి మార్కులు కేటాయించాలని సూచించారు. మూల్యాంకనం సక్రమంగా చేయకుంటే ప్రతిభావంతులైన విద్యార్థులు నష్టపోతారని గ్రహించాలని పేర్కొన్నారు. రోజుకు ప్రతి ఉపాధ్యాయుడు 40 సమాధాన పత్రాలు దిద్దేలా విధులు కేటాయించామన్నారు. మూల్యాంకనం విధులకు హాజరుకాకుంటే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని డిఓఈ సందర్భంగా హెచ్చరించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి పారదర్శకంగా జవాబుపత్రాలు మూల్యాంకనం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థికి ఎలాంటి నష్టం జరుగకుండా మూల్యాంకనం చేయాలని సూచించారు. అదేవిధంగా రేపు గురువారం సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు హాజరుకావాలని డిఇఓ ఆదేశించారు. నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, డిప్యూటీ క్యాంప్ అధికారి కురుమయ్య, వనపర్తి జిల్లా ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి గణేష్, అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్ చంద్రశేఖర్, సత్యనారాయణ రెడ్డి, సూపరిండెంట్ నాగేందర్, వెంకట్, శ్రీనివాస్ ఆచారి, సునీల్, సాయి, కృష్ణ, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి పాండు తదితరులు మూల్యాంకన కేంద్రంలో పర్యవేక్షించారు.

## ఉపాధి హామీ పనులు పరిశీలించిన డీఆర్డీఓ పీడీ నర్సింహులు



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** లింగంపల్లి గ్రామ సమీపంలో పని చేసే ఉపాధి హామీ పనులను డీఆర్డీఓ పీడీ నర్సింహులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలు ఉదయం సమయంలో వచ్చి ఎండ తీవ్రత పెరుగేలోపు పనిపూర్తి చేసి వెళ్ళాలని సూచించారు. పనిచేసే సమయంలో త్రాగునీరు ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలని పంచాయతీ కార్యదర్శి అనురాధ ఫీల్డ్ అసిస్టెంట్ చెన్నయ్య లకు ఆదేశాలు ఇచ్చారు.రోజుకు 300 రూపాయలు కూలీ డబ్బులు చెల్లించడం జరుగుతుంది అని అన్నారు.ప్రతి ఒక్కరూ తప్పకుండా ఉపాధి హామీ పనులు వంద రోజులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యంపీడీఓ శ్రీనివాస్ ఏపీఓ జ్యోతి ఈ సీ నర్సింహా చారి కూలీలు ఉన్నారు.

## కురువ యాదవులను ఆదుకొంటాం : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** నాడుశ్రీకృష్ణుడు ధర్మం వైపు నిలబడి అధర్మాన్ని ఓడించాడని, అసెంబ్లీ ఎన్నికల్లో అధర్మాన్ని ఓడించడానికి, ధర్మాన్ని గెలిపించడానికి యాదవులు ధర్మం వైపు నిలిచి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ బిల్డింగ్ లో బుధవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్ అధ్యక్షుతన, గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శాంతన్న ఆధ్వర్యంలో జరిగిన యాదవ సోదరుల ఆత్మీయ సమ్మేళనం లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం యాదవుల బాగుకోసం ఆలోచించలేదు, కేవలం యాదవుల ఓట్ల కోసం ఆలోచించి, మనలను ఆగం చేసిండు కేసిఆర్ అని ఆయన మండిపడ్డారు. గతంలో గొర్రెల కోసం కట్టిన డిడిలను ముఖ్యమంత్రి ని ఒప్పించి మీకు ఇప్పించే ప్రయత్నం చేశామని, రెండు మూడు రోజుల్లో మీకు బ్యాంకు ఖాతా లో డబ్బులు జమ అవుతాయని బ్యాంకు అధికారులు మీ ఖాతాలను క్షుణ్ణంగా పరిశీలించి మీమీ ఖాతా లలో డబ్బు జమ చేయడం జరుగుతుంది అని ఆయన చెప్పారు. మేక పాలు చాలా శక్తివంతమైనవి, శ్రేష్టమైనవి, ఔషధగుణాలు ఉంటాయని ఆయన చెప్పారు. అలాగే యాదవులు కూడా చాలా శక్తివంతమైనవారు, యాదవుల మనసు కూడా చాలా గొప్పదని ఆయన చెప్పారు. రాబోయే ఎన్నికల్లో మన మహబూబ్ నగర్ ఎంపి అభ్యర్థి వంశీచంద్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించి రేవంత్ రెడ్డి కి బహుమతి గా ఇద్దాం అని ఆయన పిలుపునిచ్చారు. వంశీచంద్ రెడ్డి కి దేశం లోని పెద్దలతో మంచి పరిచయాలు ఉన్నాయి ఆ పరిచయాలతో అనేక నిధులు మనం తెచ్చుకుని జిల్లాను అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు. అందుకే వెనుక బడిన ప్రాంతం అయిన కొడంగల్ లో 3 వేల కోట్ల పైచిలుకు నిధులతో మెడికల్, ఇంజనీరింగ్, అగ్రికల్చర్ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు అని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ మన అభివృద్ధి కి బాటలు వేస్తుంది మనం కాంగ్రెస్ పార్టీకి అండగా ఉందాం అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు, మహబూబ్‌నగర్ ఎంపి అభ్యర్థి డాక్టర్ చల్లా వంశీచంద్ రెడ్డి , మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్‌పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, డిసిసి కార్యదర్శి కృష్ణయ్య యాదవ్, యాదవ సంఘం సభ్యులు రాములు యాదవ్, రమేష్ యాదవ్, శ్రీనివాస్, గోవింద్ యాదవ్, యాదయ్య యాదవ్, వెంకటేష్ యాదవ్, బాలమణి, పాపారాయుడు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, అచ్చంపేట, టౌన్, రూరల్, చారగొండ, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పదర, ఉప్పునుంతల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456